# ఆమె కథ ★

రచన :
శ్రీ బుద్ధిరాజు నరసింహారాజు.

వేణు ఆమె వైపు తీక్షణంగా చూసాడు.

ఆమె తల దించుకుంది.

అతని ప్రశ్నకు ఎలా సమాధానం చెప్పాలి! ఎన్నిసార్లు చెప్పినా తను చెప్పగలిగేది ఒక్కటేగా!

"చెప్పు స్వప్నా...నీవెందుకు ఆలోచించవో నా కర్థం కాదు..."

"ఎలా చెప్పను వేణు...ఎలా చెప్పను!"

"అయితే జీవితాంతం వంటరిగానే ఉండి పోతావా!"

"శాయశక్తులా ప్రయత్నిస్తా!"

"అది సాధ్యపడదేమోనని నా అనుమానం స్వప్నా...అదో మహాయజ్ఞం వంటిది...వయసు దాటి పోయాక...చివరకు దిక్కులేకుండా నీవేమైపోతావో అనే నా బాధ."

"భవిష్యత్తులో ఏమౌతుందో నేనెలా చెప్పగలను? ప్రస్తుతం నేనెటువంటి నిర్ణయం చేసుకోలేక పోతున్నాను."

వేణు జాలిగా ఆమె వైపు చూసాడు.

"స్వప్నా...యిదే సమయం...ఏ నిర్ణయమైనా త్వరగా తీసుకోవాలి... నేనుకూడా... అంటే మా అమ్మకూడా నాకు వెంటనే పెళ్ళి చేస్తానంటున్నది...నీకు తెలుసుకదా స్వప్నా... నా చిన్నతనంలో నాన్న పోయినప్పడినుండి అమ్మ కుట్టుపని చేస్తూ నా భవిష్యత్తు కోసం ఎన్నో కష్టాలను ఎదిరించి చివరికి ఎలాగో నన్నో లెక్చరర్‌గా చేయగలిగింది...అలాంటి దేవత లాంటి అమ్మకోరిక తీర్చడం నా కర్తవ్యం కదా! నేను త్వరగా ఏ పిల్లనైనా చూసుకోపోతే తనే ఎవరినైనా చూస్తానంటున్నది."

స్వప్న ఏదో ఆలోచిస్తూ మెల్లిగా అంది, "మీ వాళ్ళకీ మా వాళ్ళకీ చాలా తేడా ఉంది వేణు...నేను...నేను...ఏమీ చెప్పలేను..."

"పోనీ మీ వాళ్ళతో నేనే స్వయంగా..."

"లాభం లేదు వేణు...లాభం లేదు... వాళ్ళు ఒప్పుకోరు..."

అయితే మరి ఎటువంటి మార్గమూ లేదా!

ఏం చెప్పను వేణు!

వేణు విసుక్కున్నాడు, నీ మనసులో మాట నేను గ్రహించగలుగుతున్నాను స్వప్నా...!

ఏమిటి చెప్పు వేణు!

స్వప్న కళ్ళెత్తి అతని వైపు చూసింది.

నేనంటే నీకిష్టమే లేదు. వేణు ముక్తసరిగా అన్నాడు.

వేణూ...

నాకిప్పుడు అంతా అర్థమయింది...స్వప్నా... నీకు నేనంటే నిజంగా యిష్టం లేదు...ఇన్నాళ్ళూ నీవు నాతో ఆడుకున్నావు...దీన్ని నాటకం అనవచ్చు, అది నీకో హాబిట్ అనుకుంటా... సరేలే...యిన్నాళ్ళూ నేను గ్రహించలేక పోయాను. కసిగా అని చటుక్కుని కుర్చీలోంచి లేచాడు వేణు.

"వేణూ..." స్వప్న గొంతుక బొంగురు పోయింది. కళ్ళవెంట ఏక ధారగా కన్నీరు కారింది. ఎంత మాటన్నావు వేణు...ఎంత మాటన్నావు...అయితే యిదేనా నీవు నన్నర్థం చేసుకున్నది? మరి యిక నేను చెప్పడానికి మిగిలిందేమిటి! అంతా నీవే చెప్పేసావు కదా!

నన్ను నీవే కాదు...ఎవరూ అర్థం చేసుకోలేరు. నేను...నేనో దౌర్భాగ్యురాలిని...!"

వేణు ఆమెని ఓదార్చలేదు. సానుభూతి పూర్వక మైన ఒక్క మాట పలక లేదు. త్వరత్వరగా అడుగు లేసుకుంటూ బయటకు వెళ్ళి పోయాడు.

* * *

ఆ రాత్రి స్వప్నకి నిద్ర పట్టలేదు.

ఏవో పిచ్చి ఆలోచనలతో రాత్రంతా గడిచింది.

రెండో రోజు తలనొప్పిగా వున్నా కాలేజీకి వెళ్ళింది...తన లెక్చరు పూర్తి చేసి రూంలోకి వెళ్ళగానే కాలేజీ ప్యూను ఒక ఉత్తరం ఆమెకి అందించాడు.

కవరుమీద అక్షరాలు చూడగానే అది ఎవరు వ్రాసారో గ్రహించుకుంది స్వప్న...అది తల్లి వ్రాసింది.

కవరు విప్పి ఉత్తరం తీసింది.

"చి॥ పాపకు...

అమ్మ ఆశీర్వచనములు.

నీవు ఈ మధ్యని అసలు ఉత్తరాలే వ్రాయడం మానేసావు. కారణం తెలియదు. ఏం ఒంట్లో బాగా లేదా? ఏవిషయం వెంటనే వ్రాస్తావు కదూ! నాకు చాలా బెంగగా ఉంది. మీ నాన్న గారి సంగతంటావా? ఆయన మామూలేగా! అసలే జబ్బు మనిషి...దానికి తోడు పేకాటలూ, త్రాగుడూ...యింటి విషయాలు అసలే పట్టించుకోరు.

ఈ మధ్యనే రమనుండి ఉత్తరం వచ్చింది. నిన్ను మరీమరీ అడిగింది తను. ఈ మధ్యనే వాళ్ళాయనకు సయాల్ నుండి రాంచి ట్రాన్స్ఫర్ అయిందిట."

మరి రాణీ, వాళ్ళాయన మైసూర్ నుండి భువనేశ్వర్ వెళ్తూ యిక్కడో రోజు ఉండి వెళ్ళారు. నిన్ను మరీ మరీ అడిగారు.

అన్నట్టు వెంకడు సునాచేడా నుండి నీ వద్దకు వస్తానన్నాడు రాలేదా? వాడి పెళ్ళాం పురిటికని హైద్రాబాద్ వెళ్ళింది.

మీకు తెలుసా? మీరు ధరించియున్నది.
IS. No. 4964
సి. టెక్స్
బనియన్లని?
తెలిసి, నేడే "సి. టెక్స్" బనియన్లను కొని ధరించండి.
అవి :- చక్కని అల్లిక - సరైన కొలత, దీర్ఘకాల మనిక, ధరించితే హాయి నిచ్చును.
: తయారించువారు :
Grams : CEETEX Phone : 21290
CHOWDAMBIKAI KNITTING CO.,
KAMARAJ ROAD : : TIRUPUR-638 604



సుబ్బిగాడు బాగానే చదువుతున్నాడు. మరి బాజ్జీ చందర్ ఎలాగో బండీ లాగిస్తున్నారు.

అన్నట్టు మరిచాను సుమీ...రాణీ పెళ్ళికి అప్పు చేసాము చూడూ, ఆం...గుర్తొచ్చిందా ఆ ప్రసాద్ గారు ఆయన నిన్ననే వచ్చి మిగిలిన డబ్బు గురించి అడిగాడు. అది కాకుండా యింటి ఖర్చులు కూడా కొన్ని ఉన్నాయి. అందుకు వీలు చూసుకుని ఓ పదిహేను వందలు పంపిస్తే బాగుంటుంది.

వెంటనే మనిఆర్డరు పంపుతావు కదూ? ఇక ఎండాకాలం శెలవు లిస్తారుకదూ...తప్ప కుండా రా!

"అమ్మ."

ఉత్తరం చదువుతూ ఉంటే కన్నీరు ఆగ లేదు స్వప్నకి. ఎంతసేపూ డబ్బు...డబ్బు...డబ్బు! డబ్బు తప్ప మరే బంధమూ లేదా? ప్రతీ ఉత్త రంలో డబ్బు!

డబ్బు ప్రసక్తి లేకుండా ఓ చక్కని ఉత్త రం వ్రాయకూడదా?

స్వప్న హృదయంలో భావాలు అగ్ని పర్వ తాల్లా బ్రద్దలౌతున్నాయి.

తనకెందుకు ఈ శిక్ష విధించ బడుతున్నదో అర్థం కాదు...తను చేసిన తప్పేమిటి?

తను అమ్మా నాన్న తర్వాత యింటికి పెద్ద కూతురైనా, కొడుకులా తన కర్తవ్యం నెర వేరుస్తూ వచ్చింది. అది తన తప్పా?

తను వారి మాట ఎన్నడూ కాదన లేదు. తల్లీతండ్రీ చదివించనంటున్నా, తను ఎదురు తిరిగి, మంచి మార్కులు తెచ్చుకుని, స్కాలర్ పొంది చదువుకుంది. తండ్రి ఎన్నడూ పరివారిక బాధ్యతలను పట్టించుకోలేదు. తను ఎలాగో లెక్చరర్ ఉద్యోగం సంపాదించుకుంది. డబ్బు కూడ బెట్టి ఇద్దరు చెల్లెళ్ళకి పెళ్ళి చేయించింది. తమ్ముడికి ఉద్యోగంరాగానే పెళ్ళి జరిపించింది. ప్రతినెల జీతంలో తను కొంత బ్యాంకులో దాస్తూ తల్లికి కూడా కొంత డబ్బు పంపుతూనే ఉంది అయినా డబ్బు...డబ్బు...

చెల్లెళ్ళిద్దరూ భర్తలతో సుఖంగా కాపరం చేస్తూ హాయిగా సినీమాలూ, షికార్లూ తిరుగు తున్నారు.

తమ్ముడు పెళ్ళయిన తర్వాత అసలు యింటి విషయాలే పట్టించుకోవడం మానేసాడు.

ఇక మిగిలింది సుబ్బిగాడూ, బాజ్జీ, చందరే కదా? ఏం వారికి తండ్రి జీతం సరిపోదా? ఎందుకు సరిపోదూ...కాని మనిషి బాధ్యతలను పట్టించుకుంటే కదా?

ఇంతకాలం తనకి ఏమి కావాలో, తన మనో వేదన ఏమిటో ఎవరూ అర్థం చేసుకోలేదు... తనూ ఒక ఆడదే...తనూ ఎన్నో తీయటి కలలు కన్నది. పంచరంగుల భవిష్యత్తు ఊహించు కుంది. హాయిగా భర్తతో కలిసి తన బిడ్డను చూసి మురిసి పోవాలని ఉందని ఎవరూ ఎందుకు ఆలోచించరు?

పిచ్చిపిచ్చి ఆలోచనలతో స్వప్నకి మతి పోతుందేమో అనిపించింది. వెంటనే పైట చెంగుతో కన్నీరు తుడుచుకుంది.

ఆమె మనసులో ఏదో నిర్ణయించు కున్నట్లుంది.

వెంటనే కన్నీటితో తడిసిన ఉత్తరాన్ని మడిచి హేండ్ బ్యాగ్‌లో పడేసి, పెన్ను తీసింది.

కుర్చీని బల్ల దగ్గరగా జరుపుకుని ఓ కాయితం

మీద వ్రాయడం ప్రారంభించింది.

మ. ల. స. అమ్మకు-

పాప నమస్కరించి వ్రాయునది.

నీ ఉత్తరం అందినది. విషయాలు బోధ పడినవి. నాన్నగారూ, మిగతా అందరూ కులాసా అని తెలిసి ఆనందిస్తున్నాను.

అమ్మా...నీవు డబ్బు పంపమని వ్రాసావు... ప్రతీసారి నీ కోరిక కాదనలేదు, పంపుతూనే ఉన్నాను. ఈసారి మటుకు వీలు పడదు... ఎందుకంటే నేను ఈ వారంలో పెళ్ళి చేసుకోబోతున్నాను.


శ్రీ వేణు ఈ కాలేజీలోనే లెక్చరర్‌గా పని చేస్తున్నారు పెళ్ళి ఏడు కొండల వాని సాన్నిధ్యంలో జరుపుకుంటాము...అందుకు నాకు డబ్బు కావాలి ... మీరంతా తప్పక రండి...

మరి నన్న పార్థం చేసుకోవుకదూ?

నీ ప్రియమైన, పాప.

ఉత్తరం పూర్తిచేసి స్వప్న నిట్టూర్పు విడిచింది.

ఎల్లప్పుడూ...
"ఎమరాల్డ్" బనియన్లనే ఉపయోగించండి.




# మహాకవి 'శ్రీశ్రీ' సూక్తులు!

★★★

* కుళ్ళిపోతున్న కురుపుమీద వైద్యుడు జరిపే శస్త్ర ప్రయోగాన్ని హింస అని ఎవ్వరూ అనలేదు.
* ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం?
  నరజాతి చరిత్ర సమస్తం పరపీడనా పరాయణత్వం!
* అలజడి మా జీవితం
  ఆందోళన మా ఊపిరి!
  తిరుగుబాటు మా వేదాంతం!
* కాలు జారడం నేరం కాదు.
  కారణం తెలుసుకోలేక పోవడం ఘోరం.
* ప్రపంచమొక పద్మవ్యూహం!
* అనాదిగా మతాలు మనిషికీ మనిషికీ మధ్య మాయగోడలు నిర్మించాయే తప్ప, మనుషులందర్నీ ఒక్కటిగా చెయ్యలేక పోయింది! అలా చేసే శక్తి ఏ మతానికీ లేదు, పైగా మనిషిమీద మనిషికుండవలసిన విశ్వాసాన్ని లేకుండా చేస్తుంది మతం. దేవుడనే హేతువాద బావాల్ని ఆరాధిస్తూ శాస్త్రీయ విజ్ఞానానికి పోతగా మూఢ విశ్వాసాలను నిలబెడుతుంది,
* కొంతమంది యువకులు రాబోవుయుగం దూతలు.
  పావన నవజీవన బృందావన నిర్మాతలు!
* సంప్రదాయం నిలిచే వుంటుంది హమేషా!
  మూఢాచారాలు మారుతూ వుంటాయినిజం!
  కానీ సంప్రదాయం తాతముత్తాతలు ధనం

—సేకరణ : రాధేయ.